APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 54   గుంటూరు, మంగళవారం 04- 11 - 2025   పేజీలు : 4   వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు


98497 07349



## లండన్ లో సీఎం చంద్రబాబు బిజీ బిజీ

**అమరావతి, నవంబర్ 03 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తల తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరుసగా సమావేశాలు నిర్వహించారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెరాల్డ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ(సోమవారం) భేటీ అయ్యారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని ఆహ్వానించారు సీఎం చంద్రబాబు. అమరావతి, విశాఖపట్నంలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేశారు సీఎం. 160 గిగావాట్లు గ్రీన్ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని వెల్లడించారు. అలాగే విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు వివరించారు ముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశించుకున్న మన లక్ష్యాలను వెల్లడించారు. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెరాల్డ్ ని ఆహ్వానించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

అశోక్ హిందుజాతో సీఎం చంద్రబాబు సమావేశం మరోవైపు.. హిందుజా గ్రూప్ భారత్ చైర్మన్ అశోక్ హిందుజాతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో పెట్టుబడుల అవకాశాలను సీఎం వివరించారు. ఈ నేపథ్యంలో హిందూజా గ్రూప్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఏపీలో దశలవారీగా రూ.20 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం హిందుజా పవర్ ప్లాంట్ సామర్థ్యాన్ని.. మరో 1,600 మెగావాట్లకు పెంచేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటు అంశంపై ఒప్పందం చేసుకుంది. కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఏపీలో ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్ ఏర్పాటుపై ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో ఏపీలో గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టం అభివృద్ధికి సహకరించనుంది హిందూజా గ్రూప్.



## ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ.. 18 మంది మృతి

**చేవెళ్ల, నవంబర్ 03 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో 18 మంది మృతి చెందారు. బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది.

## 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు



2 లో

**అమరావతి, నవంబర్ 03 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు.విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నాయని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు.నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు కంపెనీ ప్రతినిధులు, వివిధ సంస్థల సీఈవోలతోపాటు ఉన్నతాధికారుల బృందాలు భారీగా తరలిరానున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం చేపట్టింది. ఈ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తుంది.


## కృత్రిమ మేధస్సుతో అడవి ఏనుగుల సమస్య పరిష్కారం

**అమరావతి, నవంబర్ 03 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** కృత్రిమ మేధస్సు ద్వారా వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కుంకీ ఏనుగుల నుంచి కృత్రిమ మేధస్సు వరకు.. ప్రజలు, వన్యప్రాణుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడంలో ఏపీ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ పెట్టారు. కుంకీల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు.. మానవ %-% వన్యప్రాణుల మధ్య సంఘర్షణ నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దారి చూపుతోందని పేర్కొన్నారు. ఏపీ సరిహద్దుల్లోని అటవీ పరిసర గ్రామాల్లో అడవి ఏనుగులు చొరబడి చేస్తున్న విధ్వంసాన్ని అరికట్టేందుకు, మానవ %-% వన్యప్రాణుల సంఘర్షణను నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త సాంకేతిక వ్యవస్థను ఆవిష్కరించిందని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ్. చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిన ఏఐ (%ూ×%) ఆధారిత వ్యవస్థ, సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను కలిగి ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో



నాలుగు కుంకీ ఏనుగులను ఏపీకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రామాల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు విజయవంతంగా, సురక్షితంగా అడవిలోకి మళ్లించాయని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్.

## పోలీసుల విచారణకు శ్యామల..



**నవంబర్ 03 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల పోలీసుల విచారణ ముగిసింది. కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై దుష్ప్రచారం చేశారంటూ చేసిన వ్యాఖ్యలపై శ్యామలకు పోలీసులు నోటీసులు అందజేశారు. విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈక్రమంలో ఈరోజు (సోమవారం) వైసీపీ నేత విచారణకు వచ్చారు. కర్నూలు డీఎస్పీ ఆఫీసులో రెండు గంటల పాటు శ్యామలను డీఎస్పీ బాబు ప్రసాద్ విచారణ జరిపారు. దాదాపు 65 ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాదం ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు చూపాలని డీఎస్పీ

2 లో

## ఆదరణ-3 పథకం అమలుపై మంత్రి సవిత కీలక ప్రకటన

అమరావతి, నవంబర్ 3: ఆదరణ-3 పథకం అమలుపై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. విజయవాడలో ఇవాళ(సోమవారం నాడు) ఆమె మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ-3 పథకం అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. అలానే ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు మంత్రి సవిత చెప్పారు. ఆదరణ-3 పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్‌షాప్

2 లో



## 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: నారా లోకేశ్

మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, పి. నారాయణ వేర్వేరుగా వివిధ దేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల ఉన్నతాధికారులు, వివిధ సంస్థల సీఈవోలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపీ రాజధాని అమరావతితోపాటు రాష్ట్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారికి సోదాహరణగా వివరించారు. అలాగే నవంబర్‌లో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు భారీగా పలు దేశాల ప్రతినిధులు తరలి రానున్నారు.

## పోలీసుల విచారణకు శ్యామల..

కోరినట్లు సమాచారం. విచారణ అనంతరం శ్యామల మీడియాతో మాట్లాడుతూ.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని అన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపలేదా?.. బైకర్స్ బెల్టు షాపులో మద్యం తాగలేదా ? అంటూ బస్సు ప్రమాదంపై మరోసారి శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు శ్యామల ఉక్కిరిబిక్కిరి అయినట్లు తెలుస్తోంది. 'బస్సు ప్రమాదంపై నాకు ఎలాంటి అవగాహన లేదు. నేను బస్సు ప్రమాదం ఘటనా స్థలానికి వెళ్ల లేదు. వి. కావేరి ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, బస్సు డ్రైవర్‌లతో, మద్యం తాగిన బైకర్‌లతో మాట్లాడలేదు. పార్టీ ఆదేశాల మేరకు వాళ్ళు చెప్పింది మాత్రమే మాట్లాడానని' పోలీసులకు శ్యామల చెప్పినట్లు సమాచారం.కాగా.. బెల్టు షాపుల్లో మద్యం తాగడం వల్లే ప్రమాదం జరిగిందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ కర్నూలుకు చెందిన వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు యాంకర్ శ్యామల, సీవీ రెడ్డి సహా 27 మందిపై కేసు నమోదు చేసి.. విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేశారు.

## ఆదరణ-3 పథకం అమలుపై మంత్రి సవిత కీలక ప్రకటన

నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసుపై కూడా మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లేదని ఆమె ప్రశ్నించారు. ఆదరణ–3 పథకం అమలు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆదరణ–2లో రాష్ట్రస్థాయిలో పరికరాలను ఎంపిక చేసి ఆ తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఆదరణ–3లో భాగంగా లబ్ధిదారులే తమకు కావాల్సిన పరికరాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. ఆదరణ–2సమయంలో 90శాతం రాయితీతో పరికరాలను అందజేస్తారు.. మిగిలిన 10శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ఆదరణ–3లో కూడా ఇదే విధానం ఉంచనున్నట్లు తెలుస్తోంది.

## ఖరీఫ్ కష్టం.. రబీ జాప్యం




ఒంగోలు, నవంబరు 3 మొంథా తుఫాన్ ఎఫెక్ట్ వ్యవసాయంపై తీవ్రంగా ఉంది. ఖరీఫ్ పంటలు భారీగా దెబ్బతినగా, రబీ సాగు ఆలస్యం కానుంది. జూన్ నుంచి సెప్టెంబరు ఆఖరు వరకు ఖరీఫ్ సీజన్‌గా... అక్టోబరు నుంచి రబీ సీజన్‌గా పరిణిస్తారు. జిల్లాలో అక్టోబరు తొలిపక్షంలో వేసే పంటలను కూడా ఖరీఫ్ సీజన్‌గానే లెక్కిస్తున్నారు ఖరీఫ్‌లో జిల్లాలో వ్యవసాయశాఖ పరిధిలో లక్షా 29వేల హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేస్తారు. అలాగే ఉద్యాన శాఖ పరిధిలో మరో 20వేల హెక్టార్లలో మిర్చి, కూరగాయలు, ఇతరత్రా సాగవుతాయి. ఈ ఏడాది దాదాపు లక్షా 24వేల హెక్టార్లలో వ్యవసాయశాఖ పరిధిలో, 15వేల హెక్టా ర్లలో ఉద్యానశాఖ పరిధిలో పంటలు వేశారు. ప్రధానంగా కంది, పత్తి, వరి, సజ్జ, మొక్కజొన్న, బర్లీ పొగాకు, మిర్చి తదిత రాలు సాగు చేశారు. ఆ పంటల్లో అధిక శాతం పూత, పిందె, కోత దశలకు చేరా యి. కొంత విస్తీర్ణంలో ఎదుగుదల దశలో ఉన్నాయి. అక్టోబరు నెల ఖరీఫ్ పంటలకు కీలక సమయం. మరోవైపు రబీ పైర్లలో అత్యధిక భాగం అక్టోబరు, నవంబరుల్లోనే వేస్తారు. పశ్చిమ ప్రాంతంలో పొగాకు, శనగ అధికభాగం అక్టోబరులోనే సాగు చేస్తారు. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో నవంబరు, డిసెంబరులలో వాటి సాగు చేపడతారు. అక్టోబరు, నవంబరుల్లో అన్ని ప్రాంతాల్లోనూ వరినాట్లు వేస్తారు. అలా అక్టోబరు రబీ పంటల సాగుకు కీలకం. ఇలాంటి సమయంలో ఒక్కసారిగా తుఫాన్ విరుచుకుపడి జిల్లాను ముంచెత్తింది. కేవలం 36 గంటల వ్యవధిలో సగటున జిల్లాలో 18.40 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

నష్ట అంచనాల్లో అధికారులు జిల్లాలో అక్టోబరులో సాధారణ వర్షపాతం 20.57 సెం.మీ కాగా ఏకంగా 49.96 సెం.మీ కురిసింది. పొన్నలూరు మండలంలో 25.02 సెం.మీ సాధారణ వర్షపాతం అయితే అక్కడ దాదాపు 70 సెం.మీ నమోదైంది. సంతనూతలపాడు, పీసీపల్లి పామూరు, ఒంగోలు, మద్రిపూడి, కొత్తపట్నం, కొండపి, కనిగిరి, చీమకుర్తి, సీఎస్‌పురం, మద్దిపాడు, ఎన్‌జీపాడు, పొదిలి, సింగరాయకొండ, టంగుటూరు తదితర మండలాల్లో 40 నుంచి 65 సెం.మీ వరకు కురిసింది. మిగతా మండలాల్లోనూ 30 నుంచి 40సెం.మీ పడింది. ఇలా సాధారణం కన్నా పలుచోట్ల అధికంగా ఈ నెలలో కురవడం, అందులోనూ తుఫాన్ సమయంలో భారీ వర్షాలు ముంచెత్తడంతో పొలంలో ఉన్న ఖరీఫ్ పంటలు బాగా దెబ్బతిన్నాయి. దాదాపు 40వేల హెక్టార్లలో పత్తి, మిర్చి, సజ్జ, కంది, వరి, పొగాకు, మొక్కజొన్న తదితర పంటలు నీట మునిగాయి. ఇంచుమించు 15వేల హెక్టార్లలో ఆ పంటలకు పూర్తిగా నష్టం జరిగినట్లు అధికార వర్గాలు అంచనా వేసి రైతువారీ నష్టాలపై ఎన్యుమరేషన్ చేస్తున్నారు.

## 75 తాళ్లూరు హై స్కూల్ కు హై ప్రెజర్ క్లీనింగ్ మిషన్ బహుకరణ





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం దాత గుత్తికొండ గురవా రెడ్డి పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు ఉపయోగపడే "హై ప్రెజర్ క్లీనింగ్ మిషన్"ను బహూకరించారు ."స్వచ్ఛ ఆంధ్ర" అవార్డుకు పాఠశాలల విభాగంలో జిల్లా స్థాయిలో ఎంపికై,అవార్డును అందుకున్న సందర్భంను పురస్కరించుకుని, భవిష్యత్తులో పాఠశాలను ఇంకా పరిశుభ్రంగా ఉంచడానికి ఉపయోగపడే ఈ క్లీనర్ ను పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ జీవి.హనుమంత రావు,మాజీ చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం దాతకు ధన్యవాదాలు తెలియజేసారు.

## నారీమణులు విశ్వవిజేయతులుగా నిలవటం దేశానికి గర్వకారణం



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : భారత మహిళ క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ మన ఆతీవలలు క్రికెట్ ను అద్భుతంగా ఆడి వన్డే వరల్డ్ కప్ ను మొదటి సారిగా కైవసం చేసుకొని విశ్వ విజేతలుగా నిలవటం దేశానికి గర్వకారణని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. మనో ధైర్యం, క్రమశిక్షణ, సంకల్పం, సమిష్టి కృషి ఉంటే మహిళలు ఎంతటి ఉన్నత శిఖరాన్నైనా అధిరోహిస్తూ దేశం గర్వించేలా ప్రతిభ కనపర్చవచ్చని చాటి చెప్పారని ఆయన కొనియాడారు . గతంలో రెండు సార్లు అందినట్లుగా అంది చేజారిన ప్రపంచ కప్ ఈ సారి మన నారీమణులు అద్భుతంగా ఆడి చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయెలా విశ్వ విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. భారత మహిళా జట్టు, కోచ్ బృందానికి, క్రికెట్ బోర్డు సభ్యులకు ఆయన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి. చిరాగ్ పాశ్వన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణలు కూడా భారత మహిళా క్రికెట్ జట్టుకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపినట్లుగా ఆయన పేర్కొన్నారు

## హెచ్ఎం లతో ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంఈఓ ప్రసాదరావు, సత్యనారాయణ






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారులు . వై .ప్రసాద్ రావు టి. సత్యనారాయణ పెదకూరపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గారపాడు, మరియు పెదకూరపాడు పాఠశాలను సోమవారం సందర్శించారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో హెచ్ఎం లతో సమీక్ష సమావేశం నిర్వహించారు . 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మమేకమై ఎఫ్ఎ టు పరీక్షలలో విద్యార్థుల యొక్క విద్య స్థాయి, ఏ సబ్జెక్టులో తక్కువగా మార్కులు వచ్చాయి అనే వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టు లో ఉపాధ్యాయులు మరింత కృషితో జరగబోయే ఎస్ఏ వన్ పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలి అలాగే కామన్ పరీక్షలకు ఇప్పటినుండే విద్యార్థులను సంసిద్ధం చేయాలని తెలిపారు . విద్యా శక్తి ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతులు ఉపయోగపడేలా చూడాలని అన్నారు . ఇంగ్లీషు, మ్యాథ్స్ ,సైన్సు, సోషల్ బోధించే ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని చెప్పారు . పెదకూరపాడు మండలం జిల్లాలో ప్రథమంగా ఉండేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని,ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం వివరాలను తెలుసుకొనడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాఠశాల పెదకూరపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని రమణ, గారపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎం.శివ నాగేశ్వరావు ఉపాధ్యాయులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకాకాని గ్రామ సత్రం రోడ్డు గండిని తక్షణమే పూర్చండి....



మంగళగిరి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 క్రైమ్ కౌంటర్ న్యూస్పూర్తిస్థాయిలో గండిని పూడ్చక పోవడం వలన రాకపోకలకు గ్రామస్తులు నాన ఇబ్బందులు పడుతున్నారు.. మంగళగిరి నగర పరిధిలోని చిన్నకాకాని గ్రామంలో గల సత్రం రోడ్డులోని గండిని పూర్తిస్థాయిలో పూర్తి చేయకపోవడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గ్రామస్తులు గురివుతున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు.సోమవారం చిన్నకాకాని గ్రామంలోని సత్రం రోడ్లో గల గండిని సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ గండిని పూర్తి చేయాలని గత నెల 27వ తేదీన నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం సిపిఐ ఆధ్వర్యంలో అందజేశామని ఆయన తెలిపారు. నెల రోజులు అవుతున్నా గండిని ఇప్పటికి పూడ్చ లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన గండిని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారీ వర్షాల వలన జాతీయ రహదారి వైపు నుండి వర్షపు నీరు పక్కన ఉన్న చెరువులోకి చేరడం వలన వర్షపు నీరును మళ్లించే క్రమంలో సత్రం రోడ్డుకు గండి పెట్టటం జరిగింది. గండి పెట్టి నాలుగు మాసాలు అవుతున్న గండిని పూడ్చడంలో నగర పాలక సంస్థ అధికారులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఎట్టకేలకు నెల రోజుల క్రితం గండి పూడ్చే పనులు చేపట్టిన పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం వలన అటుగా వెళ్లే గ్రామస్తులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో గండి పనులు నిర్మించకపోవడం వలన చిన్న కాకాని గ్రామాన్ని నుండి తెల్లవారుజామున నాలుగు గంటల నుండి వివిధ పనుల నిమిత్తం వెళ్లే గ్రామస్తులు రాకపోకలు సాగించేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నగర పాలక సంస్థ అధికారులు వెంటనే స్పందించి తక్షణమే గండి నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని యార్లగడ్డ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, జూట్రూ శంకర్రావు, పొదిలి మరియదాసు, హనుమయ్య, వేల్పురి శివ నాగరాజు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ కు సేవ రత్న పురస్కారం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి, హైదరాబాద్ విశ్వజనని ఫౌండేషన్ వారు వివిధ సేవ కార్యక్రమాలతో సమాజ సేవలో నిమగ్నలై వున్నవారికి ప్రతిభ పురస్కారాలు అందచేయటం జరిగినది . ఈ కార్యక్రమం లో వినుకొండ కు చెందిన యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వారు వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను విశ్వజనని ఫౌండేషన్ వారు గుర్తించి విశ్వజనని సేవ రత్న పురస్కారం ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం, నటులు 30 ఇయర్స్ ఇండస్ట్రీస్ పృద్వి, గౌతమ్ రాజు, శ్రీనివాసులు,తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డు ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు పమిడిపల్లి అనిల్ రాజ్ మరియు ఉపాధ్యక్షులు గుమ్మడి మనోహర్ బాబు కి అందచేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనిల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరంలుగా నిస్వార్ధంగా మేము చేస్తున్న సేవలను గుర్తించి విశ్వజనని ఫౌండేషన్ వారు అవార్డు తో పాటు ఘనంగా సత్కారం, సన్మానం ప్రముఖుల చేతుల మీదుగా తీసుకోవటం హర్షం వ్యక్తం చేస్తూ, మా పై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్ లో ఇలాంటి సేవ కార్యక్రమాలను కొనసాగిస్తానని అయన తెలియచేసారు. అవార్డు అందుకున్న వారిని వినుకొండ లోని ప్రముఖులు, సేవ తత్పరులు అభినందించారు.

## ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం పెద్దకూరపాడు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు .
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలియపరచినటువంటి సమస్యలను రాష్ట్ర బాధ్యులకు తెలియజేస్తామని చెప్పడం జరిగింది .ఉపాధ్యాయులు అందించినటువంటి సమస్యల్లో ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష వద్దని తెలియజేశారు . పీఆర్సి వెంటనే ప్రకటించాలని,డి.ఏ బకాయిలు ,సరెండర్ లీవ్ కు అప్లై చేసి న వారి కి నగదు త్వరితగతిన చెల్లించే విధంగా రాష్ట్ర బాధ్యులకు ఇది తెలియజేయమని తెలిపారు .మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తెలియపరచినటువంటి సమస్యలను నమోదు చేసుకొని వాటిని రాష్ట్ర బాధ్యులకు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని మండల ప్రధాన కార్యదర్శి అమర్తుల రమేష్ తెలపడం జరిగింది .కార్యక్రమంలో షేక్ న్యామతుల్లా, పి వి డి ప్రసాద్ ,చంద్రయ్య ,శ్రీనివాసరెడ్డి , సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## రాజకీయ మనుగడ కోసమే శంకర్రావు నియోజకవర్గం పై ప్రేమ వలికిస్తున్నారు భాష్యం ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** రాజకీయ మనుగడ కోసమే మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నియోజకవర్గం పై ప్రేమ నటిస్తున్నారని, అందులో భాగంగానే అమరావతి మండలంలో నామమాత్రంగా తిరిగి వెళ్లారని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావుకి లేదన్నారు.
2019-24 ఎమ్మెల్యేగా ఉన్న శంకరరావు నియోజకవర్గాన్ని గాలికి వదిలేశారన్నారు.
వైసిపి ప్రభుత్వం చివరి సమయంలో నియోజకవర్గంలో కొన్ని అభివృద్ధి పనులను ప్రారంభించి వదిలేశారన్నారు.
ఆ పనులు నిలిచిపోవడం వల్ల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడాన్ని చూసి నిధుల కొరత ఉన్నా కూడా నిధులు తెచ్చి పనులు ప్రారంభించామన్నారు.
ఇందులో భాగంగా మద్దూరు బ్రిడ్జి పనులు కూడా కొనసాగుతున్నాయని బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పటికే మూడు స్లాబులను పూర్తి చేయడం జరిగిందని నాలుగవ స్లాబ్ వేసేందుకు పనులు జరుగుతున్నాయన్నారు.
బ్రిడ్జి పనులు జరుగుతున్న కూడా నిజాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం మంచిది కాదన్నారు.
మధ్యలో నిలిపివేసిన అమరావతి బెల్లంకొండ రోడ్డు నిర్మాణ పనులు కూడా నేడు ప్రారంభించామన్నారు.
తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన సంవత్సర కాలంలోనే జరిగిన 120 కోట్ల రూపాయల అభివృద్ధి శంకర్రావు కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.
నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి వివరాలు కూడా కావాలంటే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.
రాజకీయ మనుగడ కోసం శంకర్రావు రైతుల పై ప్రేమ ఉన్నట్టు ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు
వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రైతులు కనీసం పంటలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు.
పత్తి మిరప పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు గత ప్రభుత్వంలో చూశామన్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని లాభ సాటిగా చేసేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు.
ఇప్పటికే నియోజకవర్గంలో ఈ క్రాప్ నమోదు పూర్తి చేయడం జరిగిందని అధికారులు తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేస్తున్నారన్నారు.
రైతులకు సంబంధించిన ప్రతి సమాచారం ప్రభుత్వం వద్ద ఉందనే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే శంకర్రావు తెలుసుకోవాలన్నారు.
ఇప్పటి వరకు రాష్ట్రంలో సుమారు 11000 కోట్ల రూపాయల పంటకొనుగోలు చెల్లింపులను జరిపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.
రైతులను ఆదుకోవడం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు.
రాజకీయ మనుగడ కోసం అబద్ధపు మాటలు మాట్లాడి ప్రజలను ప్రక్కదారి పట్టించాలని చూస్తే ఊరుకోమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హెచ్చరించారు.

## బుచ్చిబాబు కుమార్తెను పరామర్శించిన కొమ్మాలపాటి శ్రీధర్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** గుంటూరు నగరంలో ఆదిత్య హాస్పిటల్ లో పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట మండలం చెరుకుంపాలెం గ్రామపార్టీ అధ్యక్షులు సుంకర బుచ్చిబాబు కుమార్తె అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ కి వెళ్లి బుచ్చిబాబు కుమార్తెను పరామర్శించారు పరామర్శించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అండగా ఉంటామని భరోసా కల్పించారు .

# టిప్పర్లతో తిప్పలు

విజయవాడ-హైదరాబాద్ ఎన్‌హెచ్-65, ఇబ్రహీంపట్నం-ఛత్తీస్‌గఢ్ ఎన్‌హెచ్-30పై నిత్యం భారీసంఖ్యలో కంకర వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, జి.కొండూరు మండలాల్లోని వందలాది రాతి క్వారీలు, సమీపంలోని పెద్దపెద్ద క్రషర్ల నుంచి రాత్రీ పగలు తేడా లేకుండా వందల సంఖ్యలో టిప్పర్లు పలు గ్రామాలకు కంకరను రవాణా చేస్తున్నాయి. టిప్పర్లలో కంకరను ఓవర్‌లోడు చేస్తున్నారు. డ్రైవర్ టాప్ క్యాబిన్‌పై కూడా కంకరను పోసి మరీ రవాణా చేస్తున్నారు. కంకర కిందకు కారకుండా ఉండేందుకు పట్టాలు కూడా కట్టట్లేదు. ఈ క్రమంలో జాతీయ రహదారుల్లోని పలు కూడళ్ల వద్ద, జంక్షన్లు ఉన్నచోట కంకర కింద పడుతోంది. పశ్చిమ ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న జంక్షన్లలో, రింగ్ సెంటర్లలో రోజూ 4 నుంచి 5 ట్రాక్టర్ల మేర టిప్పర్ల నుంచి కంకర కింద పడుతోంది. వీటివల్ల వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి.

నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఘోరంగా..

నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇసుక రీచ్‌లు, గ్రావెల్, కంకర క్వారీలు, సిమెంట్ ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడి నుంచి జిల్లాలోని ప్రాంతాలకే కాకుండా, ఇతర జిల్లాలకు ఇసుక, కంకర, సిమెంట్ సరఫరా అవుతుంది. టిప్పర్లు, డంపర్లలో పరిమితికి మించి లోడ్ చేస్తున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఆరు టైర్ల టిప్పరుకు 10 టన్నులు, 10 టైర్లకు 18 టన్నులు, 12 టైర్లకు 26 టన్నులు, 14 టైర్లకు 32 టన్నుల మేర లోడింగ్ చేయాలి. అదే డంపర్‌కు అయితే 35 టన్నుల వరకు లోడ్ చేసుకోవచ్చు. కానీ, టిప్పర్లు, డంపర్ల యజమానులు ఓవర్ లోడింగ్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. భారీ టిప్పర్లకు, డంపర్లకు 60 నుంచి 70 టన్నుల వరకు లోడింగ్ చేస్తున్నారు. వీటివల్ల జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు గ్రామీణ రోడ్లు ధ్వంసమవుతున్నాయి.



## అక్రమ అరెస్టులు కాదు అన్నదాత ను ఆదుకోండి నంబూరు శంకరరావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు . రాష్ట్రంలో అక్రమ కేసులు,అరెస్టులతో పరిపాలన సాగిస్తున్నారని, తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా అందించలేదని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు . బుధవారం అమరావతి మండలం లోని నరుకుళ్లపాడు, జూపూడి, మునగోడు గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటపొలాలను పరిశీలించి, రైతులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ క్రాప్,పంట భీమా, రైతు భరోసా కేంద్రాలతో రైతులను ఆదుకుందన్నారు. గతం లో వరదలు,తుఫాన్ ల వలన నష్టపోయిన రైతులను వెంటనే గుర్తించి 80 లక్షల మంది రైతులకు 7800కోట్లు భీమా పరిహారం అందించారన్నారు. పంట భీమా ప్రీమియం రైతులే చెల్లించుకోవడం వలన 19 లక్షల మంది రైతులు మాత్రమే చెల్లించుకోవడం వలన చాలా మంది పంట భీమా రాకుండా, పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారని తెలిపారు. పంట భీమా, నష్ట పరిహారం, పంటకు గిట్టుబాటు ధర కల్పించి నష్టంపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమేండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు నష్ట పరిహారం అందించకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గం, మండల నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇరుకువంతనకు మోక్షం కల్పించండి: బిజెపి నాయకులు




**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** గోకవరం ఠాణా సెంటర్ ఇరుకు వంతెన స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే, ఎమ్మార్వో, ఎంపీడీవో లను కలిసి వినతి పత్రాలు అందించిన బిజెపి నాయకులు. గోకవరంలో ఫారెస్ట్ ఠాణా సెంటర్లో బ్రిటిష్ వారి పాలనలో నిర్మాణమైన ఇరుకు వంతెన శిథిలావస్థకు చేరుకుని ప్రస్తుత రవాణా వ్యవస్థకు ఇబ్బందికరముగా తయారయ్యిందని ఆ ఇరుకు వంతెన స్థానంలో నూతనముగా విశాలమైన బ్రిడ్జిని నిర్మాణం చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ గోకవరం మండల బిజెపి నాయకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ బత్తుల వెంకన్న బాబు, జిల్లా బిజెపి కార్యదర్శి కోనా వెంకట సురేష్, మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, సీనియర్ బిజెపి నాయకుడు ఉంగరాల ఆది విష్ణు తదితరులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు, గోకవరం తహసిల్దార్ పినిశెట్టి రామకృష్ణకు, గోకవరం ఎంపీడీవో, ఎం గోవిందు కు, వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే గోకవరం రంపచోడవరం రోడ్డుకు అనుసంధానంగా ఉన్న ఇరుకు వంతెన వాహనాల రద్దీ వల్ల కూలిపోయే ప్రమాదం ఉందని, వంతెన చాలా ఇరుకుగా ఉండటం వలన వాహనాల రాకపోకలకు తీవ్రమైన అసౌకర్యం కలుకుతుందని ప్రతిరోజు ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్ జామ్ అవుతుందని వందలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని సత్వరమే నూతన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులకు అధికారులకు విజ్ఞప్తి చేశామని దానికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు

## అమరావతి బెల్లంకొండ డబుల్ లైన్ పునః ప్రారంభం పై స్పందించిన మాజీ ఎమ్మెల్యే శంకర్రావు :





వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 149 కోట్ల నాబార్డ్ నిధులతో ప్రారంభించిన అమరావతి – బెల్లంకొండ రోడ్డు పనులు ఏడాదిన్నర కాలం తర్వాత ప్రారంభించడం శుభ పరిణామం అని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు . గత వై యస్ ఆర్ సీపీ ప్రభుత్వలో 70 కల్వర్ట్ లు, రోడ్డు విస్తరణ, పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు . ఏడాదిన్నర కాలం తరువాత కాంట్రాక్టర్ కు రావలసిన బిల్లులు విడుదల చేయడంతో మళ్ళీ రోడ్డు పనులు పునః ప్రారంభించారన్నారు . త్వరిత గతిన రోడ్డును పనులు పూర్తి చేసి ఎన్నో ఏళ్ల నాటి పెదకూరపాడు నియోజకవర్గం ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు .

## క్రీడాలని ప్రోత్సహించేది కూటమి ప్రభుత్వమే రాయపాటి అమృత రావు






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** క్రీడలను ప్రోత్సహించేది కూటమి ప్రభుత్వ మాత్రమేనని తెలుగు విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు సోమవారం అన్నారు గుంటూరు జిల్లా కబడ్డీ జట్టుకి 35వ సబ్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ (అండర్ 16)ఎంపికైనా వారికీ శుభాకాంక్షలు తెలియజేసి సర్టిఫికెట్లు అందచేసిన తెలుగువిద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు .ఈ నెల 7 నుంచి 8 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలో గుంటూరు జిల్లా విజయం సాధించాలి అని తెలియజేసారు.

అమృతరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక క్రీడాలను మరింత ప్రోత్సహింస్తుంది అని తెలియజేసారు. అదేవిధంగా మహిళా క్రీడాకారులను ప్రత్యేకంగా ప్రొతిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు.నిన్న జరిగిన ఇండియా (%ష%) వర్సెస్ సౌతాఫ్రికా (%ష%) ఫైనల్ మ్యాచ్ సందర్భంలో కూటమి తరుపున గెలిచినా ప్రతి ఒక్క శాసనసభ్యులు రాష్ట్రంలో ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసి మహిళలు విక్షించేల చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం దీనిబట్టి తెలుస్తుంది క్రీడాకారులపై కూటమి ప్రభుత్వనికి ఎంత గౌరవంవుందో అని తెలియజేసారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో వున్న క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహింస్తుంది అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కబడ్డీ అధ్యక్షులు కుదుముల మహేష్,గుంటూరు జిల్లా కబడ్డీ సెక్రటరీ కట్టాపోగు అజయ్ కుమార్,గుంటూరు జిల్లా కబడ్డీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెలటూరి దాసు, తదితరులు పాల్గొన్నారు

# కపిలేశ్వరాలయంలో భద్రత కట్టుదిట్టం

కార్తీక మాసం రెండో సోమవారం. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉ ఒడటంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో ఆలయ మార్గంలో ఆంక్షలు విధించారు. పోలీసులు, టీటీడీ విజిలెన్స్ అధికారులు ముందస్తు జాగ్రత్తగా అన్నారావు సర్కిల్ మీదుగా కపిలేశ్వరాలయానికి వెళ్లే కేటీరోడ్డు రెండు వైపులా బారికేడ్లు పెట్టి వాహన రాకపోకలను హరేరామ హరేకృష్ణ మార్గం వైపు మళ్లించారు. ద్విచక్ర వాహనాలను కూడా అనుమతించలేదు. ఆలయంలోకి నంది సర్కిల్ నుంచే క్యూలైన్‌ను ఏర్పాటు చేశారు. ఆంజనేయస్వామి సన్నిధి సమీపంలోని ఉద్యానవనం(జంగిల్ బుక్)లో కార్తీక దీపాలు వెలిగించడానికి వెళ్లి, వచ్చేలా క్యూలైన్‌ను సడలించారు. జలపాతం, పుష్కరిణి వైపు వెళ్లకుండా గేట్లను అమర్చారు. స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకుని బయటకు రాగి, వేప చెట్టు వద్ద పూజలు చేయడం అనవాయితీ. ఈసారి ఆ అవకాశం లేకుండా క్యూలైన్ పెట్టారు. కార్తీక దీపాలు వెలిగించాక దర్శనానికి వెళ్లడానికి భక్తులు అవస్థలు పడ్డారు. కొందరు దర్శనం చేసుకోకుండానే దీపాలు వెలిగించి




తిరుగుముఖం పట్టారు. ఇక, కపిలేశ్వరాలయం దీపాల వెలుగులతో నిండిపోయింది. జంగిల్ బుక్‌లో దీపాలు వెలిగించి పూజలు చేశారు. సాయంత్రం దీపాలు వెలిగించడానికి వచ్చే భక్తుల సంఖ్య కొంత పెరిగింది. ఇక, కపిలతీర్థంలోకి అనుమతించలేదు. జిల్లాలోని అన్ని శివాలయాలు, జలపాతాల వద్ద కూడా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

## చిన్నకాకాని గ్రామ సత్రం రోడ్డు గండిని తక్షణమే పూర్చండి....

**మంగళగిరి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 క్రైమ్ కౌంటర్ న్యూస్**పూర్తిస్థాయిలో గండిని పూడ్చక పోవడం వలన రాకపోకలకు గ్రామస్తులు నాన ఇబ్బందులు పడుతున్నారు.. మంగళగిరి నగర పరిధిలోని చిన్నకాకాని గ్రామంలో గల సత్రం రోడ్డులోని గండిని పూర్తిస్థాయిలో పూర్తి చేయకపోవడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గ్రామస్తులు గురివుతున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు.సోమవారం చిన్నకాకాని గ్రామంలోని సత్రం రోడ్లో గల గండిని సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ గండిని పూర్తి చేయాలని గత నెల 27వ తేదీన నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం సిపిఐ ఆధ్వర్యంలో అందజేశామని ఆయన తెలిపారు. నెల రోజులు అవుతున్నా గండిని ఇప్పటికి పూడ్చ లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన గండిని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారీ వర్షాల వలన జాతీయ రహదారి వైపు నుండి వర్షపు నీరు పక్కన ఉన్న చెరువులోకి చేరడం వలన వర్షపు నీరును మళ్లించే క్రమంలో సత్రం రోడ్డుకు గండి పెట్టటం జరిగింది. గండి పెట్టి నాలుగు మాసాలు అవుతున్న గండిని పూడ్చడంలో నగర పాలక సంస్థ అధికారులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఎట్టకేలకు నెల రోజుల క్రితం గండి పూడ్చే పనులు చేపట్టిన పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం వలన అటుగా వెళ్లే గ్రామస్తులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో గండి పనులు నిర్మించకపోవడం వలన చిన్న కాకాని గ్రామాన్ని నుండి తెల్లవారుజామున నాలుగు గంటల నుండి వివిధ పనుల నిమిత్తం వెళ్లే గ్రామస్తులు రాకపోకలు సాగించేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నగర పాలక సంస్థ అధికారులు వెంటనే స్పందించి తక్షణమే గండి నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని యార్లగడ్డ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, జూట్రూ శంకర్రావు, పొదిలి మరియదాసు, హనుమయ్య, వేల్పురి శివ నాగరాజు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతును ముంచేసిన మొంథా తుఫాను

**బలమైన ఈదురు గాలులకు నేలకొరిగిన పంట**

**ప్రశ్నార్థకంగా మారిన దిగుబడులు**

**పెట్టుబడి అయినా వస్తుందా రాదా అనే భయం**

**ప్రభుత్వం ఆదుకోవాలంటున్న మిర్చి రైతులు**



పశ్చిమ ఎన్టీఆర్ జిల్లాలో ఈ ఏడాది సుమారు 30 వేల ఎకరాల్లో రైతులు మిర్చి పంట సాగు చేశారు. వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగైంది. కౌలుతో కలుపుకొని ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి అయ్యింది. తోటలు పూత, పిందె దశలో ఉన్నాయి. తెగుళ్లు, చీడపీడలు కూడా లేకపోవడంతో తోటలు ఎదుగుతూ, కాపునకు దిగుతున్న తరుణంలో మొంథా తుఫాన్ విరుచుకుపడింది. పల్లపు, లోతట్టు ప్రాంతాల్లోని మిర్చి తోటలు దెబ్బతిన్నాయి. నీళ్లు నిలబడటంతో తోటలు ఎర్రబడ్డాయి. బలమైన ఈదురుగాలులకు మొక్కలు పక్కకు ఒరిగాయి. కొన్ని తోటల్లో చెట్లకొమ్మలు విరిగాయి. పూత రాలిపోయింది. ఒరిగిన చెట్లను రెండోరోజే నిలదొక్కించారు. అయితే, మిర్చి తోటలకు కనిపించని నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు. నేలకొరిగిన చెట్లు నిలదొక్కుతున్నప్పటికీ కాపుపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఆశించిన దిగుబడులు రావటం కష్టమని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీనికితోడు పెట్టుబడి కూడా బాగా పెరుగుతుందంటున్నారు. సాధారణంగా ఎకరాకు రూ.1.50 లక్షలకు అయ్యే పెట్టుబడి, అధిక వర్షాలు, తుఫాన్ వల్ల రూ.2 లక్షల పైగా అవుతుందంటున్నారు.

పుంజుకుంటున్న మార్కెట్

రెండేళ్లుగా మిర్చి మార్కెట్‌లో సంక్షోభం ఏర్పడింది. క్వింటాకు రూ.10 వేల నుంచి రూ.13 వేలలోపు మాత్రమే ధర వచ్చింది. ఒకప్పుడు తాలు కాయల ధర కూడా ఎర్ర కాయలకు లభించకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల నుంచి మార్కెట్‌లో కదలిక వచ్చిందని అంటున్నారు. క్రమేణా ధరలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. రెండు రోజుల క్రితం గుంటూరు మార్కెట్‌లో తేజ రకానికి క్వింటాకు కనిష్టంగా రూ.13 వేలు, గరిష్టంగా రూ.15,700 ధర పలికింది. లావులకు సంబంధించి 334 రకానికి కనిష్టంగా రూ.12,500, గరిష్టంగా రూ.15 వేలు ధర పలికింది. ప్రస్తుతం మార్కెట్లో ధర పెరుగుతుండటం రైతులకు కొంత ఊరట కలిగించే అంశం.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.